నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
బుధవారం
9 ఏప్రిల్
2025
పేజీలు 8
గుంటూరు పల్నాడు

# సెలవు లేని ఉద్యోగం..!



### తీరిక లేని ఉద్యోగం

- 24 గంటలూ పనే పని
- పెరిగిన పొలిటికల్ ప్రెజర్
- కుటుంబాలకు దూరం
- వెన్నాడుతున్న అనారోగ్యం
- ఉన్నతాధికారుల వేధింపులు
- ఒత్తిడికి గురవుతున్న పోలీస్ యంత్రాంగం
- ఖాకీ డ్రెస్ వేసుకుని లాఠీ పట్టుకుని.

పాపం పోలీసోళ్ళు. పండుగైనా.. పబ్బమైనా సెలవు ఉండదు. నిత్యం శాంతిభద్రతలే.. దీంతో ఒత్తిడికి గురవుతున్నారు. ఉద్యోగం చేయలేక కొంతమంది పోలీసోళ్ళు తరచూ అక్కడక్కడ ఆత్మహత్యలకు పాల్పడిన పరిస్థితులను కూడా మనం చూస్తున్నాం.. ప్రాణంకంటే విలువైందా ఉద్యోగం. ఒకసారి ఒంటిమీద కాకి బట్టలు వేసుకుంటే ప్రతి పోలీసులోను పై ధోరణి కనిపిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లోఒక్కసారి ప్రతి పోలీసు ఆలోచించాల్సిన అవసరంఉంది.బిసమాజంలో పోలీసుల పాత్ర కీలకమైంది. ప్రజలు ప్రశాంతంగా జీవించాలంటే శాంతిభద్రతలు బాగుండాలి. వాటిని పరిరక్షించే ప్రధాన బాధ్యత పోలీసు వ్యవస్థది.ఈ వ్యవస్థ విలువైనది. అటువంటి వ్యవస్థలో ప్రస్తుతం అశాంతి అభద్రత.. మాకు కుటుంబాలు ఉన్నాయి.. భార్యాబిడ్డలతో గడపాలని ఉంటుంది.. ఎక్కడో ఒక చోట పోలీస్ వ్యవస్థ సరిగా పనిచేయడం లేదని పోలీస్ వ్యవస్థ మొత్తాన్ని నిందించడం పట్ల నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తున్న కొంతమంది తీవ్ర నిరాశకు గురవుతున్నారు. నిస్పృహతో డ్యూటీ చేస్తున్నారు. ఒకటి మాత్రం నిజం. అధికారంలో ఉన్న రాజకీయ పార్టీల కనుసన్నల్లోనే పోలీసు వ్యవస్థ నడుస్తుంటుంది. గతంలో కొన్ని విషయాల్లో పబ్లిక్‌కు మిగతా 3వ పేజీలో

**పైకి అంతా గాంభీర్యం.. ఒకసారి మనసు తలుపు బితెరిచి చూస్తే అంతా ఆవేదనే. ఎందుకంటే జీవితాల్లో అశాంతి.. అభద్రత.. నిత్యం ఖాళీగానే ఉన్నట్టు కనిపిస్తారు. ఒకసారి డ్యూటీలో జాయిన్ అయితే.. ప్రతి నిమిషమూ అదే ఆలోచన.. ఎక్కడ ఏమైపోతుందోననే భయం. ఏదైనా జరిగితే ఉన్నతాధికారులు ఏమంటారోనని ఆందోళన. కుటుంబంతో గడపలేడు. అలాగని జీవనాధారమైన ఉద్యోగాన్ని వదలలేడు.. ఇలా అడుగడుగునా ఇబ్బందులే. . నిజం చెప్పాలంటే పోలీసులే లేకపోతే శాంతి భద్రతలు గాడి తప్పుతాయి. ఇలా సమాజాభివృద్ధికి పనిచేస్తున్న పోలీసుల గురించి నెగిటివ్ గా కాకుండా పాజిటివ్ ధోరణిలో కూడా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.....**

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



## గుంటూరులో చికెన్ వేస్టేజ్
# మాఫియా దందా..!





- కాసులు కురిపిస్తున్న కోళ్ల వ్యర్థాలు..
- ప్రజారోగ్యంతో చెలగాటం..
- చేపలకు ఆహారంగా కోళ్ల పేగులు, తల, చర్మం.
- కోళ్ల వ్యర్థాలతో పెంచిన చేపలను తినడం ఆరోగ్యానికి హానికరం
- వ్యర్థాలనే వ్యాపారంగా మార్చేశారు
- మాఫియాపై చట్టపరమైన చర్యలు కూటమి ప్రభుత్వం తీసుకోవాలి
- జాతీయ వినియోగదారు సంఘాల సమాఖ్య నాయకులు.. చదలవాడ హరిబాబు

3 లో

గుంటూరులో చికెన్ వేస్ట్ మాఫియా చెలరేగిపోతోంది. ఇష్టా రాజ్యాంగ నగరంలో ఉన్న కోళ్ల వ్యర్థాలను సేకరించి చేపల చెరువుల నిర్వాహకులకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు దీనిపై నిఘా ఉంచాల్సిన ఫిషరీస్ డిపార్ట్మెంట్ అధికారులు చేపల చెరువుల నిర్వాహకుల నుండి పెద్ద ఎత్తున లంచాలు తీసుకుని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. కోడి వ్యర్థాలను తిని పెరిగిన చేపలను తింటే అనారోగ్యం పాలవుతారని చెబుతున్నారు. కొంతమంది స్వార్థపరులు కోళ్ల వ్యర్థాలతో వ్యాపారం చేస్తున్నారు. చెత్తలో కలిసిపోయి కోళ్ల వ్యర్థాలు కొంతమందికి కాసులు కురిపిస్తున్నాయి. గుంటూరులో కొంతమంది ఫిష్ మాఫియాగా ఏర్పడి ఈ వ్యాపారం చేస్తూ ప్రజా ఆరోగ్యాన్ని నాశనం చేస్తున్నారు. మాఫియా దారులకు చికెన్ మార్కెట్లు అడ్డాగా నిలిచాయి. చికెన్ వ్యర్థాలను సేకరించడమే ఈ మాఫియా లక్ష్యంగా పెట్టుకుంది.. ఈ వ్యర్థాలను విచ్చలవిడిగా వాడటం వల్ల పర్యావలతో పాటు చెరువులు, భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమైపోతున్నాయి.

- గుంటూరు జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్

## ఆకస్మిక తనిఖీలు చేసిన ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వర్లు



**ఈపూరు మేజర్ న్యూస్ :** ఈపూరు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు స్టేషన్ పరిధిలో వున్న మద్యం దుకాణాలలో ఆకస్మిక తనిఖీ లు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా రొంపిచర్ల మండలం, రొంపిచర్ల గ్రామం లోని త్రికోటేశ్వర వైన్స్, ఈపూరు మండలం లోని ఆ.ముప్పాళ్ల గ్రామం లోని సేవన్ హిల్స్ వైన్స్ లను ఇన్స్పెక్షన్ చేసి తనిఖీ చేయడం జరిగింది. దీనికి ముందుగా మద్యం దుకాణాలు లోని మద్యం ధరలను నిర్ధారించుకొనుటకు మద్యపాన వినియోగదారుల ద్వారా డెకొయ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈపూరు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు ఇన్స్పెక్టర్ డి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మద్యం దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలని, లేని యడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నేరం అని తెలిపారు. ఈపూరు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు సర్కిల్ పరిధి లో నాటు సారాయి, అక్రమ మద్యం, మాధక ద్రవ్యాలు మొదలగు నేరము ల గురించి ఎలాంటి సమాచారం వున్నా తెలుపగలరు, వివరాలు గొప్యం గా ఉంచడం జరుగుతుంది.

## మంత్రి గొట్టిపాటిని కలిసిన ఎమ్మెల్యే చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు విద్యుత్ శాఖ మంత్రి పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ ను తాడేపల్లిలో వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గంలో అభివృద్ధి మరియు పలు సమస్యలపై చర్చించారు సమస్యల పై వినతి పత్రాలను అందించారు సమస్యలు తర్వాత పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు వారితో టీడీపీ సీనియర్ నాయకులు పులిమి రామిరెడ్డి పోత్తూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొణిదెల మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



**గుంటూరు మేజర్ న్యూస్ :** సింగపూర్ టుమాటో స్కూల్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడ్డ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు కొణిదెల మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని జీల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆధ్వర్యంలో శ్రీనివాసరావుతోటలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి పవన్ కుమార్ కొణిదెల మార్క్ శంకర్ పేరుమీద ఆంజనేయస్వామికి ప్రీతికరమైన ఆకు పూజ, సింధూర పూజలను చేసారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ఎప్పుడూ దేశం బాగుండాలని, సమాజం బాగుండాలని, పదిమంది మంచికోరే పవన్ కళ్యాణ్ ఇంట ఇలా జరగటం బాధాకర మన్నారు. కష్టాల్లో ఉన్నవారిని, సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నవారిని ఆదుకోవటంలో ఎప్పుడూ ముందుండే మెగా ఫ్యామిలీలో ఇలాంటి ప్రమాదం జరగటం పట్ల ప్రజలు ఎంతో ఆవేదన, ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రమాదంలో గాయపడ్డ మార్క్ శంకర్ ఆంజనేయస్వామి కృపతో పాటూ ప్రజల ఆశీస్సులతో త్వరలోనే పూర్తి ఆరోగ్యంగా తిరిగిరావాలని ఆళ్ళ హరి అభిలాషించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి తోట వెంకటేశ్వర్లు, మెహబూబ్ బాషా, కోలా అంజి, వడ్డె సుబ్బారావు, నందూరి స్వామి స్టూడియో బాలాజీ, శివన్నారాయణ, మంత్రి లోకేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ పొలాలను సందర్శించిన పల్నాడు కలెక్టర్ అరుణ్‌బాబు





నరసరావుపేట, మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లాలో అమరావతి మండలం అత్తలూరు గ్రామంలో బంక ఆదాము తన పొలంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో మామిడి, మునగ, అరటి,ఆకుకూరలు, ఈ విధంగా పలు రకాల పంటలు బంక అదాము తన పొలంలో పంపించడం జరిగింది. అయితే ఈరోజు పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు. జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ బంక ఆదాము చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పొలమును, మరియు పొలంలో పండించిన పంటలను సందర్శించడం జరిగినది. వారు పూర్తిగా ఎలాంటి ఎరువులు పురుగు మందులు లేకుండా.. ఘనజీవామృతం మరియు ద్రవజీవామృతంను వాడుతూ గత మూడు సంవత్సరాలుగా మామిడిపండ్లు పండించడం జరుగుతున్నది.. అయితే ఈ సంవత్సరం మామిడిపంట ఆశాజనకంగా ఉండదని దాదాపు పది క్వింటాళ్లపైన మామిడి పండ్లు దిగుబడి చేతికి వచ్చే విధంగా ఉన్నాయని ఆదాము కలెక్టర్ కి చెప్పడం జరిగింది. అలాగే ఒక కేజీ 120 రూపాయల ధర తో వారి పొలం వద్దకే వచ్చి ప్రజలు కొనుగోలు చేస్తున్నారని మిగిలిన మామిడి పండ్లను అత్తలూరు ఆర్గానిక్ స్టోర్ వారి సహాయంతో మార్కెటింగ్ చేసుకోవడం జరుగుతుందని.. బంక ఆదాము కలెక్టర్ కి వివరించడం జరిగినది. అలాగే వారి పొలంలో 30 రకాల విత్తనాలు తో పి యం డి యస్ వేస్తూ ఉండగా స్వయంగా కలెక్టర్ కూడా సందర్శించి వారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కాబట్టి రైతులందరూ కూడా ఈ ప్రకృతి వ్యవసాయ విధానాన్ని అవలంబించి ఆరోగ్యవంతమైన పంటలు పండించుకుని భూమి ఆరోగ్యాన్ని మరియు అందరి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు రైతులందరికీ పిలిపించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులందరూ మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది డిపియం అమల కు మారి పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ అభివృద్ధి ఫలాలు అందించడమే బీజేపీ లక్ష్యం



**గుంటూరు మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా గుంటూరు తూర్పు అసెంబ్లీ క్రియాశీల సభ్యుల తో లాల్ పురం రోడ్ లోని జిల్లా కార్యాలయం వాజ్ పాయ్ భవనం లో జరిగిన ఈ సమావేశానికి తూర్పు అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ ఉమాశంకర్ సభా అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జూపూడి రంగరాజు ఎన్నికలలో బీజేపీ విజయం సంస్థాగత విస్తరణ గురించి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ రూపొందించిన అంత్యోదయ అంటే సమాజంలో చిట్టచివరి వ్యక్తికి సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందించడమే లక్ష్యంగా ఏర్పడిందన్నారు. డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ,పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఏ విధమైతే వారు కలలుగని జనసంఘ్ పార్టీని స్థాపించారో అదే సిద్ధాంతం తరువాత కాలంలో వాజ్ పాయ్, అద్వానీతో 1980 ఏప్రిల్ 6న బిజెపి పార్టీ ఆవిర్భావించిందని అన్నారు. భారత రాజకీయాల్లో బిజెపి తీసుకు వచ్చిన మార్పు గురించి నేరళ్ళ మాధవరావు నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో వికసిత్ భారత్ గురించి మాట్లాడారు. మకుటం శివ మాట్లాడుతూ మన దేశాన్ని 11 సంవత్సరాలుగా మోడీజీ దేశానికి అందించిన సేవను జాగ్రత్తగా పరిశీలిస్తే నరేంద్ర మోడీ చొరవ తో భారత్ ను విశ్వగురుగా తీర్చిదిద్దేందుకు రాబోయే 25 ఏళ్ల అమృతకాలం రోడ్డు మ్యాప్ రూపొందించడం జరిగిందనన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, యడ్లపాటి స్వరూప రాణి,పార్టీ వ్యవస్థాపక దినోత్సవ కన్వీనర్ & ప్రధాన కార్యదర్శి చరక కుమార్ గౌడ్, కార్యదర్శి మేరీ సరోజిని, అసెంబ్లీ కో - కన్వీనర్ షేక్ రఫీ, షేక్ సాంబశివరావు,రాజేష్ నాయుడు, పోతురాజు వెంకటేశ్వర్లు, దేసు సత్యన్నారాయణ, మండల అధ్యక్షులు లక్ష్మణ్, పవన్ కుమార్, లక్ష్మణ్ గౌడ్, పురుషోత్తం,బ్రిజేష్ రామకృష్ణ, శ్రీనివాస్ తదితర తూర్పు అసెంబ్లీలోని వివిధ డివిజన్‌ల నుంచి క్రియాశీల సభ్యులు పాల్గొన్నారు.

## నేడు మంగళగిరి ఎస్‌ఎల్‌ఎన్ పార్క్ ప్రారంభం

**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి ఎస్‌ఎల్‌ఎన్ కాలనీలో అభివృద్ధి చేసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి పార్క్(ఎస్‌ఎల్‌ఎన్ పార్క్)ను నేడు బుధవారం సాయంత్రం 5 గంటలకు మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించనున్నారు. 0.35 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ పార్క్ ను రూ.1.06 కోట్లతో అభివృద్ధి చేశారు. దీంతో పాటు మంగళగిరి నియోజకవర్గంలో దాదాపు 30కి పైగా పార్క్ లు, పలు చెరువులను దశలవారీగా అభివృద్ధి చేయనున్నారు. మంగళగిరిలోని టిడ్కో పార్క్ ను రూ.9 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేయనున్నారు. ఇందుకు సంబంధించి ఈ నెలలోనే పనులు ప్రారంభం కానున్నాయి. మంగళగిరిని అభివృద్ధికి చిరునామాగా మార్చేందుకు మంత్రి లోకేష్ చిత్తశుద్ధితో కృషిచేస్తున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను క్రమపద్ధతిలో నెరవేరుస్తున్నారు.

## ఇద్దరు బాలికలు అదృశ్యం




**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** లేఖలు రాసి ఇద్దరు బాలికలు అదృశ్యమైన ఘటన మంగళవారం సత్తెనపల్లిలో చోటుచేసుకుంది. సత్తెనపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బ్రహ్మయ్య చెప్పిన వివరాలు ప్రకారం ఒక బాలిక ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తి చేసిందని, రెండవ బాలిక ఇంటర్ చదువుతూ మధ్యలో మానేసిందన్నారు. ఇద్దరూ సమీప బంధువులు కాగా తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పీజీఆర్ఎస్ ఫిర్యాదుపై క్షేత్ర స్థాయి విచారణ చేపట్టిన కలెక్టర్ పి.అరుణ్ బాబు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఓ పీజీఆర్ఎస్ ఫిర్యాదుపై సత్తెనపల్లి మండలం, గుడిపూడి గ్రామంలో క్షేత్ర స్థాయి విచారణ చేపట్టారు. గ్రామంలోని దేవాదాయ భూములపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించే ప్రజావేదికలో గ్రామస్తుడైన గంధం శ్రీకాంత్ ఫిర్యాదు చేశారు. పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధి సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు గుడిపూడి గ్రామంలో ఫిర్యాది దారును కలిసి అతను సమర్పించిన రికార్డులు, అధికారుల వద్దనున్న రికార్డులను పరిశీలించారు. చట్ట ప్రకారం దేవాదాయ భూముల విస్తీర్ణం నిర్ణయిస్తామని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో విచారణ చేపడతామని, నాణ్యమైన పరిష్కారాలు అందించని అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు.

# శ్మశాన వాటికల అభివృద్ధికి చర్యలు : ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు తూర్పు నియోజకవర్గంలో శ్మశాన వాటికల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. మంగళవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని పాత గుంటూరు మరియు డిఎస్ నగర్ ప్రాంతాల్లోని హిందూ శ్మశాన వాటికలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ శ్మశాన వాటిలకు వెళ్లే దారులను డ్రైన్లు ఏర్పాటుచేసి అభివృద్ధి చేస్తామని తెలిపారు. అలాగే పేద కుటుంబాల్లో చనిపోయిన వారికి కర్మ చేసుకునేందుకు అనుగుణంగా హాల్స్ మరియు సొంత గృహము లేక భర్త చనిపోయిన మహిళలు ఉండేందుకు వసతి గ్రహములు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అలాగే అంతిమ సంస్కారాలకు కావలసిన ఇతర సదుపాయాలు అయినటువంటి పరిశుభ్రత మరియు లైటింగ్ సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ప్రస్తుతం ఆయా శ్మశాన వాటికల్లో ఖాళీ స్థలం ఎక్కువగా లేదని, ఈ నేపథ్యంలో విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళతానన్నారు. శ్మశాన వాటికల కు స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# గుంటూరులో 'చికెన్ వేస్టేజ్' మాఫియా దందా...!

**గుంటూరు జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్**

కాదేదీ వ్యాపారానికి అనర్హం అన్నట్లు. ఈరోజుల్లో ప్రతిదీ వ్యాపారమే. ఆఖరికి పనికిరాని చికెన్ వేస్ట్‌ను కూడా వ్యాపారంగా మార్చుకుని చేపల పెంపకం దారులు రెచ్చిపోతున్నారు. చికెన్ దుకాణదారులు మొదట్లో కోళ్ల వ్యర్థాలను వృథాగానే పడేసేవారు. దీనిపై కొందరి స్వార్థపరుల కన్ను పడింది. అంతే.. ఆ వ్యర్థాలతోనే వ్యాపారం మొదలుపెట్టేశారు. ఇలా కొనుగోలు చేసిన వ్యర్థాలను వాహనాల్లో తరలించి చేపల పెంపకం దారులకు విక్రయించేస్తున్నారు. చెత్తలో కలిసిపోయే కోళ్ల వ్యర్థాలు కూడా కాసులు కురుపిస్తున్నాయి. కోళ్లను కోసిన అనంతరం వ్యర్థంగా పడేసే వాటిని కూడా ఉపయోగిస్తున్నారు. ఇలా ఒకటి, రెండు రోజులు కాదు.. ఏడాదంతా ఇదే దందా సాగుతోంది.ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక వాహనాల ద్వారా ఓ ముఠా ఈ వ్యర్థాలను రహస్యంగా ఉమ్మడి కృష్ణాజిల్లా, పొరుగు జిల్లాల లోని చేపల చెరువులకు తరలిస్తోంది. ఈ వ్యర్థాలను తిన్న చేపలను మనుషులు తింటే క్యాన్సర్ వంటి భయంకరమైన వ్యాధులు వస్తాయని వైద్యులు వెల్లడిస్తున్నారు. కన్స్యూమర్ ఆర్గనైజేషన్ నాయకులు చదలవాడ హరిబాబులి చేపట్టిన స్ట్రింగ్ ఆపరేషన్లో మాఫియా దందా బయటపడింది. నమ్మలేని నిజాలు అనేకం వెలుగు చూశాయి. ఈ మాఫియా దందా గుంటూరు పరిధిలో జోరుగా సాగుతుండడం గమనార్హం. చెరువుల్లో చికెన్ వ్యర్థాలను వేసి చేపలు పెంచుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు చూస్తున్నారు. చికెన్ మటన్‌తో పోల్చుకుంటే చేపలో కొవ్వు తక్కువగా ఉంటుందని నాన్‌వెజ్ ప్రియులు కొంటుంటారు. కానీ వాటికి ఏం మేత వేసి పెంచుతారో తెలిస్తే ఇక అంతే.. గుంటూరు కు చెందిన కొంతమంది ఫిష్ మాఫియా వాళ్లు ఈ దందా నిర్వహిస్తున్నారు. చెరువుల్లో నదుల్లో చేపలైతే వాడికి నచ్చినా రక రకాల సహజమైన ఆహారాన్ని తింటాయి. సహజ సిద్ధంగా పెరుగుతాయి కానీ కృత్రిమంగా ఏర్పాటు చేసిన చెరువు కుంటలలో చేపలు ఎలాంటి ఆహారం దొరకదు కాబట్టి నిర్వాహకులు దాణ వేస్తారు. అచ్చంగా దాణా వేసినట్లయితే లాభాలు తక్కువగా వస్తాయి. అందుకే జీవ వ్యర్థాలను ఫిష్ మాఫియా వాటికి వేస్తారు. పట్టణంలోని, చుట్టుపక్కల గ్రామాలలో తీసుకువచ్చిన చికెన్ వేస్ట్‌ను చేపలకు వేస్తున్నారు. కోళ్ల పేగులు తలకాయలు కాళ్లు చేపలు తినేస్తున్నాయి. దీంతో దాణా ఖర్చు తగ్గుతుంది చేపలు త్వరగా పెరుగుతాయి. అందుకే మాఫియా చికెన్ వ్యర్థాలతో చేపల పెంపకం నిర్వహిస్తున్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని కొంత మంది వ్యాపారులు అడ్డదారులు తొక్కుతున్నారు ధనార్జనే ధ్యేయంగా చేసుకుని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇంత జరుగుతున్నా.. పోలీసులు, మున్సిపల్, రెవెన్యూ, ఫిషరీష్ తదితర శాఖల అధికారులు పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది.



**మాఫియాకు చికెన్ మార్కెట్లు అడ్డా.**

గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని చికెన్ మార్కెట్లు మాఫియాకు అడ్డాగా మారుతున్నాయి. గుంటూరులోని మాఫియా ముఠా బహిరంగంగా ఈ దందా నిర్వహిస్తోంది. ఈ ముఠాకు పోలీసులు, మున్సిపల్, రెవెన్యూ, ఫిషరీష్ అధికారులతో పాటు చికెన్ మార్కెట్ వ్యాపారులు సహకరిస్తున్నారు.

**చికెన్ వ్యర్థాల సేకరణే టార్గెట్..**

ప్రతిరోజు ఉదయం, సాయంత్రం కొందరు ముఠా సభ్యులు ప్రత్యేక వాహనాల్లో చికెన్ మార్కెట్లకు చేరుకుంటారు. వాహనంలో ముందుగానే ఏర్పాటు చేసుకున్న భారీ ప్లాస్టిక్ డ్రమ్ముల్లో కోళ్ల నుంచి తీసిన పేగులు, తల, కాళ్లు, చర్మం, ఈకలు సేకరిస్తారు. ఇలా ఒక్కో ట్రిప్పుకు సుమారు నాలుగు టన్నుల వ్యర్థాలను సేకరిస్తున్నారు.

**పక్కా రూట్ మ్యాప్ ద్వారా సేకరణ:**

చికెన్ వ్యర్థాలను సేకరించడానికి ఈ మాఫియా పక్కా రూట్ మ్యాప్ అమలు చేస్తోంది. ముందుగా గుంటూరులోని చికెన్ మార్కెట్లకు చేరుకొని హోల్ సేల్, రిటైల్ వ్యాపారస్తుల నుంచి భారీ ఎత్తున వ్యర్థాలను సేకరించి బహిరంగంగా ప్రధాన రహదారుల గుండా ఎటువంటి భయము లేకుండా బొలెరో వాహనాల్లో ఉమ్మడి జిల్లా మరియు పక్క జిల్లాల చేపల చెరువులకు వ్యర్థాలను చేరవేస్తున్నారు...

**చేపల పెంపకానికీ కోళ్ల వ్యర్థాలను ఉపయోగిస్తూ..**

ఇటు జనం ఆరోగ్యం.. అటు పర్యావరణానికీ ముప్పు వాటిల్లే ప్రమాదాన్ని తీసుకొచ్చారు. చెరువుల వద్ద కోళ్ల వ్యర్థాలను నిల్వ ఉంచడం వల్ల వైరస్ విస్తరించి పరిసరాల్లో ఉన్నవారు పలు వ్యాధుల బారినపడే అవకాశాలు ఉన్నాయి. అలాగే భూగర్భ జలాలు కలుషితమై పర్యావరణానికి నష్టం కలుగజేస్తున్నారు. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం 2016లో కోళ్ల వ్యర్థాలను చెరువుల్లోని చేపలకు ఆహారంగా వేయడాన్ని నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కానీ నాలుగు సంవత్సరాలుగా కోళ్ల వ్యర్థాల వ్యాపారం బాగా పుంజుకుంది. కొన్నిచోట్ల మూడు, నాలుగు రోజులపాటు నిల్వ ఉంచిన కోళ్ల వ్యర్థాలను తరలించే క్రమంలో వాయు కాలుష్యం వెదజల్లుతోంది. వ్యర్థాలను తీసుకెళ్లే వాహనాలు వెళ్లిన మార్గాల్లో కనీసం 10–20 నిమిషాలవరకు భరించలేని దుర్గంధం వెదజల్లుతుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

**వ్యర్థాలనే వ్యాపారంగా మార్చేశారు:**

చికెన్ దుకాణదారులు మొదట్లో కోళ్ల వ్యర్థాలను వృథాగానే పడేసేవారు. దీనిపై కొందరి స్వార్థపరుల కన్ను పడింది. అంతే ఇంకేముంది ఈ వ్యర్థాలతోనే వ్యాపారం మొదలు పెట్టారు. ఎక్కువగా వ్యర్థాలు వచ్చే చికెన్ దుకాణాల వద్ద ప్రత్యేకంగా ప్లాస్టిక్ డ్రమ్ములను సైతం ఏర్పాటు చేశారు. అయితే కొందరు చికెన్ దుకాణదారులు వ్యర్థాలను ఈ డ్రమ్ముల్లో వేయకపోవడంతో కిలోకు రూ.5–8 వరకు లేదా డ్రమ్ముకి ఓ రేటు ఇస్తామని చెప్పారు. అంతే వ్యాపారులు సైతం వ్యర్థాలను భద్రపరిచి మరీ సంబంధిత వ్యక్తులకు అప్పగిస్తున్నారు. ఇలా కొనుగోలు చేసిన వ్యర్థాలను వాహనాల్లో తరలించి చేపల పెంపకం దారులకు కిలో రూ.15 వరకు విక్రయిస్తున్నారు.

**ఎందుకు ఈ వ్యర్థాలను వాడుతున్నారంటే..**

కోళ్ల వ్యర్థాలను తినడం వల్ల చేపలు త్వరగా బరువు పెరగడంతోపాటు మేత ఖర్చు కూడా తగ్గుతుంది. సాధారణంగా చేపలకు ఆహారంగా తవుడు, సోయాబీన్ వంటి వాటితో ఉత్పత్తి చేసిన మేతను వాడతారు. ఈ మేత మార్కెట్లో కిలో రూ.30 వరకు ఉంటుంది. కిలో చేపను పెంచడానికి సుమారు రూ.50కి పైగా ఖర్చవుతుంది. కానీ ఆరోగ్యవంతమైన చేపలు ఈ ఆహారంతో అందుబాటులోకి వస్తాయి. అదే కోళ్ల వ్యర్థాలతో కిలో చేపను పెంచేందుకు రూ.30లోపే ఖర్చవుతుండటం, త్వరగా చేపలు బరువు పెరుగుతుండటంతో వీటిపైనే కొందరు పెంపకందారులు దృష్టిసారిస్తున్నారు. అయితే ఈ చేపలను తినేవారు అనేక వ్యాధుల బారినపడతారనే విషయాన్ని వారు గ్రహించలేక పోతున్నారు.

## మాఫియాకు సహకరిస్తున్న వ్యాపారులు:

చికెన్ వ్యర్థాలను సేకరించే మాఫియాకు గుంటూరు మున్సిపల్ పరిధి లో మరియు పారిశ్రామిక ప్రాంతంలోని చికెన్ వ్యాపారస్తులు, అసోసియేషన్ నాయకులు సహకరిస్తున్నారని తెలుస్తుంది.. గతంలో మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది వ్యర్థాలను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించేవారు... అయితే ఈ మాఫియా క్యాట్ ఫిష్ పెంపకానికి సేకరించడం పై దృష్టి పెట్టడంతో వ్యాపారులు మున్సిపల్ సిబ్బందికి వ్యర్థాలను ఇచ్చేందుకు నిరాకరించారు.. వ్యర్థాలను తరలించడానికి ఈ మాఫియా బడా వ్యాపారులు, నాయకులు, అధికారులకు ప్రతినెలా మాముల్లు ముట్టచెబుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. నాన్‌వేజ్ ప్రియుల్లో చేపలను ఇష్టపడని వాళ్లు ఉండరు. చికెన్, మటన్‌తో పోలిస్తే ఆరోగ్యకరమైన సీఫుడ్ అంటే లాగించేందుకు పోటీ పడతారు. అయితే ఉమ్మడి కృష్ణాజిల్లా, ఏలూరు జిల్లా, భీమవరం పరిధిలోని చేపలు తిన్నారో ఆస్పత్రికి వెళ్లాల్సిందే. మేత ఖర్చు తగ్గించుకునేందుకు చేపల చెరువుల పెంపకం దారుల కక్కుర్తే ఇందుకు కారణం. చికెన్ వ్యర్థాలను చేపలకు ఆహారంగా వేసి పెంచుతున్నారు.

## కోళ్ల వ్యర్థాలతో పెంచిన చేపలను తినడం ఆరోగ్యానికి హానికరం:

కోళ్ల వ్యర్థాలతో పెంచిన చేపలను తినడం ఆరోగ్యానికి హానికరం. కాలేయ, జీర్ణకోశ సమస్యలతో పాటు పేగులో పుండ్లు, గ్యాస్ట్రిక్, మలబద్ధకం, ఫైల్స్, చర్మ వ్యాధులు వంటివి తలెత్తుతాయి. మహిళలకు నెలసరి, పలు రకాల క్యాన్సర్ సమస్యలు వస్తాయి. వీటిని తిన్న చిన్నారులైతే త్వరగా అనారోగ్యం బారిన పడతారు. పైగా కోళ్ల వ్యర్థాలు ఉపయోగించే లేదా నిల్వచేసే పరిసర ప్రాంతాలు పూర్తిగా వైరస్‌తో నిండి పర్యావరణానికి ముప్పు కలిగేలా తయారవుతుంది. అక్కడి గాలి కూడా ప్రమాదకరంగా మారుతుంది. ఈ గాలిని పీల్చేవారు త్వరగా వ్యాధుల బారిన పడతారు. ఇప్పుడైనా ఇప్పటికైనా అధికారులు మామూళ్ల మత్తులో నుంచి కళ్ళు తెరిచి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతూ, ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్న ఈ కోళ్ల వ్యర్థాల మాఫియాను కట్టడి చేయాలని వినియోగదారుల సంగాలు మరియు గుంటూరు జిల్లా విజిలెన్స్ కమిటీ ప్రతినిధులు బీరాల నాగేశ్వరరావు, చేకూరి రాజశేఖర్, గాయకోతి బేబీ సరోజని, మునిపల్లె కవిత కూటమి ప్రభుత్వం సంబంధిత అధకారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# సెలవు లేని ఉద్యోగం..!

(మొదటి పేజీ తరువాయి)

తెలియకుండా పోలీసు వ్యవస్థకు చెడ్డపేరు రాకుండా జరిగేవి. ఇవాళ నేరుగా ప్రభుత్వం ఏమి చెబితే అది చేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఇదొక ఒత్తిడికి కారణం. ఎంత పెద్ద అధికారి అయినా పైన వారి మాట వినకపోతే ఎక్కడికో బదిలీ అవుతారు. లేదా పోస్టింగ్ లేకుండా కూర్చోవాల్సి ఉంటుంది. ఇవన్నీ రాజకీయ కారణాల వచ్చే ఒత్తిళ్లు. గతంలో ఒక ప్రాంతంతో ఒక సామాజిక వర్గం ప్రాబల్యం ఎక్కువ ఉంటే. అక్కడ వేరే సామాజిక వర్గాలకు చెందిన అధికారులనునియమించేవారు. ఇవాళ పరిస్థితి మారింది. ఈ పరిస్థితుల్లో కొందరికి పోస్టింగ్‌లు కూడా ఉండవు. ఉన్నా మంచి సరైన ప్రాంతాలు ఉండవు. రాజకీయ నేతలకు లంచాలు ఇచ్చి, పోస్టింగ్‌లు వేయించుకునే పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో కొందరు ఏ పోస్టింగ్ లేకుండా కూడా ఉంటారు

**వీక్లీ ఆఫ్‌లు ఎక్కడ..**

జిల్లా వ్యాప్తంగా ఉన్న మండల పోలీస్ స్టేషన్లలో సుమారు 500 మంది కి పైగా పోలీసులు పనిచేస్తున్నారు. చాలా కాలం పోరాడి వీక్లీ ఆఫ్ సాధించుకున్నారు. కానీ గతంలో కేవలం ఒక నెల మాత్రమే అమలు చేసి ఆపేశారు. ఏ ఉద్యోగికైనా వీక్లీఆఫ్, సెలవు అవ సరం. పోలీస్ ఉద్యోగంలో మాత్రం కుదరదు. 24 గంటల ఉద్యోగం. రోజంతా పనిచేసినా ఏదైనా ముఖ్య సంఘటన జరిగితే స్పాట్‌కు వెళ్లవలసిందే.ఈ పరిస్థితుల్లో వీక్లీ ఆఫ్ వాదన వచ్చింది. ఇచ్చినట్టే ఇచ్చి సిబ్బంది కొరత కారణంగా ఆపేశారు. వారానికోరోజు సెలవు ఇస్తే, వారు కూడా కుటుంబాలతో గడుపుతారు కదా.! వీక్లీ ఆఫ్ ఇవ్వకపోవడంతో చాలా మంది తీవ్ర ఒత్తిడికి, ఆందోళనకు గురవుతున్నారు. అర్జంట్ పని ఉందని సెలవు అడిగినా.. పై అధికారి కనికరిస్తేనే పనవుతుంది. ఏదైనా ఎమర్జన్సీ ఉంటే తిరిగి రావాల్సిందే. వీఆర్‌లో ఉన్న అధికారులకు జీతాలు మళ్లీ పోస్టింగ్ వచ్చే వరకూ ఇవ్వరు. ఎలా బతకాలి.ఇటీవల ఎర్న్ లీవులు కూడా ఉపయోగపడడంలేదు. పీఎఫ్ సొమ్ము కూడా డ్రా చేసుకునే అవకాశం లేదు. పైగా సీపీఎస్ వల్ల 2004 తర్వాత ఉద్యోగం పొందిన వారికి పింఛన్ సౌకర్యం లేదు. పోలీస్ ఉద్యోగమైనా భద్రత లేని జీవితం.. దీంతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు.

**ఏమని వచ్చాం.. ఎలా బతుకుతున్నాం.**

ఇటీవల పోలీసుల తీరు మారిపోయింది.. టార్గెట్ల కారణంగా కేసులు పెట్టడం,ఫలానా కట్టించడం ఇదే పనైపోయింది. దీంతో పోలీసుల పట్ల ప్రజల్లో వ్యతిరేకత వస్తోంది.ముఖ్యనేతల బందోబస్తులు, పండగలు, పబ్బాలకు బందోబస్తులు, నైటు రౌండ్లు వంటివి ఉండాలే కానీ, ఒక ప్లాన్ ప్రకారం ఉండాలి. ఒక ముఖ్యనేత ప్రచారానికి వస్తే మొత్తం పోలీసులంతా అక్కడకు వెళతారు.వాళ్లకు కనీసం మంచినీళ్లు ఇచ్చే దిక్కు ఉండదు. ఎండైనా,వానైనా, చలైనా నిలబడి డ్యూటీ చేయడమే. కానీ చేయాలి. అది వారి డ్యూటీ. అంత గొప్ప డ్యూటీ చేసేవారికి కనీసం సౌకర్యాలు ఉండాలి కదా! ఏమీ లేకపోవడం వల్లే ఒత్తిళ్లు పెరుగుతున్నాయి.ఇది పోనుపోను వాళ్లలో చిరాకు పెం చుతోంది. ఎందుకని వచ్చాం. ఏం చేస్తున్నాం..ఎలా బతకాలనుకున్నాం..ఎలా బతుకుతున్నాం..ఈ ఒత్తిడితో కొంత మంది అనారోగ్యాలపాలవుతుంటే. మరి కొంత సున్నిత మనస్కులు మాత్రం ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. డీటీసీలో ఒత్తిడి అధిగమించే కౌన్సెలింగ్ ఇప్పించాలని కొంతమంది పోలీసులు కోరుతున్నారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకురాలికి డాక్టరేట్



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ సువర్ణ బురదగుంట అనే అధ్యాపకురాలికి సీఎస్ఈ విభాగంలో తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించిందని వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ "అటెన్షన్%-%బేస్డ్ డీప్ లెర్నింగ్ అప్రోచెస్ ఫర్ ఎన్హాన్స్డ్ ప్రొడక్ట్ రెకమెండేషన్ సిస్టమ్స్" అనే అంశంపై ఆమె పరిశోధన చేశారని తెలియజేశారు. ఈమెకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని సీఎస్ఈ డిపార్ట్‌మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివాది బాలకృష్ణ గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈమె తన పరిశోధనలో భాగంగా 1 ఎస్‌సీఐ, 2 స్కోపస్ పేపర్లు పబ్లిష్ చేశారని వెల్లడించారు. పీహెచ్‌డీ పట్టా పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ సువర్ణ బురదగుంటను వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## రైతులకు పనిముట్లు అందజేసిన ఎమ్మెల్యే




**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలో వ్యవసాయానికి, రైతు సాధికారితకు ఎన్డీఏ ప్రభుత్వం పెద్దపేట వేస్తుందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. వెల్దుర్తి మండలం, వెల్దుర్తి గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ ద్వారా మంజూరైన వ్యవసాయ పని ముట్లను రైతులు అందజేశారు. 30 తైవాన్ స్ప్రేయర్లు, 20 రోటవేటర్లు, 20 కల్టివేటర్లులను 20 మంది అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, తెలుగుదేశం పార్టీ వెల్దుర్తి మండల నాయకులు పాల్గొన్నారు.

### దాడులను ఖండిస్తూ సత్తెనపల్లిలో

## న్యాయవాదుల విధుల బహిష్కరణ



సత్తెనపల్లి మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో రెండు ప్రాంతాల్లో ఇద్దరు న్యాయవాదుల పై జరిగిన దాడిని ఖండిస్తూ సత్తెనపల్లి లో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. అనంతరం న్యాయదేవత విగ్రహం వద్ద నినాదాలు చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగూరి అజయ్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాద పరిరక్షణ చట్టం వెంటనే అమలు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గోదావరిఖని న్యాయవాది నూతి సురేష్ పై, అలానే మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు, హైదరాబాద్ న్యాయవాది ముజ్తబ ఆలీ పై జరిగిన దాడిని కూడా తీవ్రంగా ఖండించారు. ఈ రెండు చోట్ల జరిగిన దాడికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి అని కేంద్ర ,రాష్ట ప్రభుత్వాలు న్యాయవాద పరిరక్షణ చట్టం ను వెంటనే అమలు చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గంగూరి అజయ్ కుమార్,సయ్యద్ అబ్దుల్ రహీమ్,కొల్లా వెంకటేశ్వరరావు,బొక్క సంగీతరావు,దివ్వెల శ్రీనివాసరావు, చలువాది చిన సత్యనారాయణ,పూజల వెంకట కోటయ్య,బి.ఎల్.చిన్నయ్య, రాజవరపు నరసింహారావు, పూదోట రాజు, సందెపోగు బాబురావు, మేదర అనిల్ కుమార్,గుర్రం పవన్ కుమార్, మదినేని వెంకట చలపతిరావు,షేక్ నాగులా, తవ్వా హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కెఎల్ యులో ఆధునిక తెలుగు సాహిత్యం పై అంతర్జాతీయ సదస్సు పోస్టర్ విడుదల

తాడేపల్లి,మేజర్ న్యూస్:

ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ప్రక్రియలు -వాదాలు- సమాలోచన అనే అంశంపై కె.ఎల్ డీమ్డ్ యూనివర్శిటీలోని బి.ఏ (ఐ.ఏ.ఎస్.) విభాగం, ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 10, 11 తేదీలలో అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తోన్నట్లు బి.ఏ (ఐ.ఏ.ఎస్.) విభాగాధిపతి డాక్టర్ బి.శివనాగయ్య మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా యూనివర్సిటి వైస్ చాన్సలర్ డాక్టర్ జి. పార్థసారధి వర్మ గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుల మధ్య కుల, మత విద్య, ఆర్థిక, లింగ, సాంస్కృతిక అసమానతలే ప్రధాన కేన్వాసుగా తెలుగు భాషలో ఆధునిక సాహిత్యం ఆవిర్భవించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన విద్యా విధానం మాతృభాషలను సుసంపన్నం చేయాలని ఇచ్చిన సూచనను కూడా పరిగణన లోకి తీసుకుని కె.ఎల్.విశ్వ విద్యాలయం మాతృభాషలో అంతర్జాతీయ సదస్సును ఏర్పాటు చేస్తోందని, అనుభవజ్ఞులు, వర్ధమాన రచయితలు, పరిశోధకులు అధిక సంఖ్యలో పాల్గొని మన తెలుగు భాష సంస్కృతీ వైభవాన్ని చాటి చెప్పాలని కోరారు. బి.ఏ.(ఐ.ఏ.ఎస్) విభాగ అధిపతి డాక్టర్ బి. శివనాగయ్య మాట్లాడుతూ, ఆధునిక తెలుగు సాహిత్యంలో కథ, కథానిక, గల్పిక, నవల, ఆధునిక కవిత్వం, హైకూలు, నానీలు వంటి ప్రక్రియలు, స్త్రీవాద, దళిత, మైనారిటీ వాద, ప్రతీక వంటి వాదాలలో ఇప్పటి వరకు జరిగిన కృషిని మూల్యాంకనం చేస్తూ భవిష్యత్తు తరాలకు ఈ విషయాలలో ఒక దశ, దిశను నిర్దేశించటమే ఈ సదస్సు ముఖ్య లక్ష్యమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సదస్సుకు హాజరయ్యే పరిశోధకులకు, ఆచార్యులకు రెండురోజులు ఆన్ డ్యూటి అవకాశాన్ని కల్పించిందని తెలిపారు. ఆన్ లైను, ఆఫ్ లైను రెండు



విధానాలలో జరిగే ఈ సదస్సుకు ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ మాజీ ఉప సభాపతి, అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, రాష్ట్ర రోడ్డు సేఫ్టీ విభాగం డి.ఐ.జి. సి.హెచ్. విజయారావు, నెల్లూరు మున్సిపల్ కమీషనర్ వై.ఓ.నందం , జి.ఎస్.టి.అడిషనల్ కమీషనర్ డి.రాంబాబు, ప్రాచీన తెలుగు విశిష్ఠ అధ్యయన కేంద్ర సంచాలకులు ఆచార్య మాడభూషి సంపత్ కుమార్, కృష్ణాజిల్లా రచయితల సంఘ కార్యదర్శి డాక్టర్ జి.వి.పూర్ణచంద్, తానా పూర్వ అధ్యక్షులు తోటకూర ప్రసాద్, వాషింగ్టన్ నుండి ఇంగువ మాధురి, జర్మనీ విశ్వవిద్యాలయ ఆచార్యులు డాక్టర్ తొట్టెంపూడి ప్రసాద్ వంటి పలువురు ప్రముఖులు ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని పేర్కొన్నారు. పరిశోధక విద్యార్థులు, ఆచార్యులు, ఉపన్యాసకులు, సాహితీ మిత్రులు ఈ సదస్సులో అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని, భావి సమాజానికి సాహిత్యం ద్వారా మార్గనిర్దేశం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి. పార్థసారధివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, బి.ఏ (ఐ.ఏ.ఎస్.) విభాగాధిపతి డాక్టర్ బి.శివనాగయ్య, ఉప విభాగాధిపతి డాక్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

### -సీపీఎం నేతల డిమాండ్

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

ప్రజలపై అదనపు భారం వేస్తూ, కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎం టి ఎం సీ పరిధిలోని గుండి మెడ గ్రామంలో మంగళవారం ఉదయం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. సిపిఎం గుండిమెడ గ్రామ కార్యదర్శి నాగ పోగు విజయరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు పాల్గొని మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజలపై అదనపు భారం వేసే విధంగా గ్యాస్ రేటు యాభై రూపాయలు పెంచటం అన్యాయమన్నారు. ఒకవైపున నిత్యవసర వస్తువులు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతుంటే గోరుచుట్టు రోకటి పోటులా అదనంగా గ్యాస్ రేటు పెంచడం దుర్మార్గమన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటికే 9 సార్లు గ్యాస్, పెట్రోల్, డీజిల్ రేట్లు విపరీతంగా పెంచి, వినియోగదారులపై భారాలు వేశారని ఆయన విమర్శించారు. వెంటనే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. సిపిఎం తాడేపల్లి మండల సీనియర్ నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు సామాన్య, మధ్యతరగతి, పేద



ప్రజలపై అదనపు భారాలు పడతాయని ఆయన మండిపడ్డారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన గ్యాస్ ధరలను, పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ మాట్లాడుతూ గ్యాస్ ధరలు విపరీతంగా పెంచడం వలన నిత్యవసర వస్తువులపై ప్రభావం పడి పేదల ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇప్పటికే విద్యుత్ చార్జీలు, ట్రూ అప్ చార్జీల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై అదనపు భారాలు వేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే ప్రజలపై భారాలు వేయబోమని చెప్పి, కేంద్ర ప్రభుత్వ విధానాలను అవలంబిస్తూ ప్రజలను ఇబ్బందులు పాలు చేస్తుందని తక్షణమే పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు గుడివాడ సామ్యవాదం, తురక సాంబయ్య, పిల్లి

## రైతాంగ వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కండి : సిపిఐ నాయకులు పిలుపు

నరసరావుపేట మేజర్ న్యూస్:

ఈరోజు దేశవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో 17వరోజు ప్రచార ఆందోళన కార్యక్రమాలు భాగం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మరియు ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు వారు మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల విడనాడాలని ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజా వ్యతిరేక విధానాల్ని పాల్పడుతుందని అదేవిధంగా కార్పొరేట్ శక్తులకి నరేంద్ర మోడీ గారు ఊడిగం చేస్తూ రాయితీలు కల్పిస్తూ సామాన్య సామాన్య మధ్యతరగతి ప్రజల పైన పెనుబారాలుమోపుతూ విద్య




వైద్యం పేదలకు అందుబాటులో లేకుండా చేస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన సిపిఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మార్చి 23 నుండి ఏప్రిల్ 14 అంబేద్కర్ జయం సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రచార ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని యావన్మంది ప్రజలు రైతులు కార్మికులు సిపిఐ చేసే పోరాటాల్లో భాగస్వామ్యులై ప్రజా కంటకుల పైన పోరాటం నిర్వహించాలని వారు అన్నారు కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులునాయకులు ఉప్పలపాటి రంగయ్య ఎస్.కె చిన్న జాను సైదా జమ్మలమూడి వెంకటేశ్వర్లు కృపారావు గణేషు ప్రసాదు ఏసీ రాజు ఏసోబు జాను దైవరాజు అశోక్ రమేషుతదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**నరసరావుపేట మేజర్ న్యూస్:**

మంగళవారం పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ముప్పాళ్ళ మండలం మరియు సత్తెనపల్లి మండలంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు. తొలిత ముప్పాళ్ళ మండలం మాదాల గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో ముచ్చటించారు. వేతనాలు సక్రమంగా అందుతున్నాయా అవసరమైన వసతులు ఉన్నాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సత్తెనపల్లి మండలం నందిగం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పశువులకు దాహార్తి తీర్చేందుకు నీటి తొట్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ వెంట డ్వామా పిడి సిద్ద లింగమూర్తి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పొలాలను సందర్శించిన పలనాడు జిల్లా కలెక్టర్



**నరసరావుపేట మేజర్ న్యూస్:**

ఈరోజు పల్నాడు జిల్లాలో అమరావతి మండలం అత్తలూరు గ్రామంలో బంక ఆదాము తన పొలంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో మామిడి, మునగ, అరటి, ఆకుకూరలు, ఈ విధంగా పలు రకాల పంటలు బంక అదాము తన పొలంలో పంపించడం జరిగింది అయితే ఈ రోజు పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు.. జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ బంక ఆదాము చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పొలమును, మరియు పొలంలో పందించిన పంటలను సందర్శించడం జరిగినది.వారు పూర్తిగా ఎలాంటి ఎరువులు పురుగు మందులు లేకుండా. ఘనజీవామృతం మరియు ద్రవజీవామృతంను వాడుతూ గత మూడు సంవత్సరాలుగా మామిడిపండ్లు పండించడం జరుగుతున్నది. అయితే ఈ సంవత్సరం మామిడిపంట ఆశాజనకంగా ఉండదని దాదాపు పది క్వింటాళ్లపైన మామిడి పండ్లు దిగుబడి చేతికి వచ్చే విధంగా ఉన్నాయని ఆదాము కలెక్టర్ గారికి చెప్పడం జరిగింది.అలాగే ఒక కేజీ 120 రూపాయల ధర తో వారి పొలం వద్దకే వచ్చి ప్రజలు కొనుగోలు చేస్తున్నారని మిగిలిన మామిడి పండ్లను అత్తలూరు ఆర్గానిక్ స్టోర్ వారి సహాయంతో మార్కెటింగ్ చేసుకోవడం జరుగు తుందని.. బంక ఆదాము కలెక్టర్‌కి వివరించడం జరిగినది.. అలాగే వారి పొలంలో 30 రకాల విత్తనాలతో పి యం డి యస్ వేస్తూ ఉండగా స్వయంగా కలెక్టర్ గారు కూడా సందర్శించి వారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది..కాబట్టి రైతులందరూ కూడా ఈ ప్రకృతి వ్యవసాయ విధానాన్ని అవలంబించి ఆరోగ్యవంతమైన పంటలు పండించుకుని భూమి ఆరోగ్యాన్ని మరియు అందరి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు రైతులందరికీ పిలిపించారు.. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారు లందరూ మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది డిపియం అమల కు మారి పాల్గొనడం జరిగినది.

## రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ తొలిప్రాధాన్యత : మాజీమంత్రి ప్రత్తిపాటి





**యడ్లపాడు, మేజర్ న్యూస్ :**

రైతుల ప్రయోజనాల్లో కూటమిప్రభుత్వం రాజీపడదని, గోదావరి జలాలతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలన్న చంద్రబాబు సంకల్పం కచ్చితంగా సాకారమవుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. నియోజకవర్గంలోని ఎన్.ఎస్.పీ కెనాల్ మెయిన్ కెనాల్ పరిధిలోని ఎన్.ఆర్ మేజర్, పెదనందిపాడు,, తుర్లపాడు మేజర్ కాలువల్లోని కంప, పూడిక తొలగింపు పనుల్ని మండలకేంద్రమైన యడ్లపాడు వద్ద మంగళవారం ప్రత్తిపాటి ప్రారంభించారు. స్వయంగా ఎక్సకవేటర్ నడిపి పనులు ప్రారంభించిన అనంతరం ఆయన రైతులతో మాట్లాడారు. కోటిరూపాయల వ్యయంతో, ప్రధాన మేజర్లలో 24చోట్ల పూడిక తొలగింపు పనులు ప్రారంభించడం జరిగిందని, పనులన్నీ సకాలంలో పూర్తయ్యేలా అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలని ప్రత్తిపాటి సూచించారు. ఏదో మొక్కుబడిగా కాకుండా రైతులకు ఇబ్బందులు లేకుండా పూడికతీత పనులు జరగాలన్నారు. నీటిప్రవాహానికి ఎక్కడ అడ్డంకులు ఉన్నాయో గుర్తించి, రైతుల అభిప్రాయాలు తెలుసుకొని పనులు చేయాలన్నారు. తొలగించిన కంపను కాలువగట్లపై అలానే వదిలేయకుండా వెంటనే దాన్ని తొలగించాలని ప్రత్తిపాటి అధికారులకు సూచించారు. నీటిసంఘాల అధ్యక్షులు రైతులతో మాట్లాడుతూ, పనుల్ని నిత్యం పర్యవేక్షించాలని పుల్లారావు చెప్పారు. కంప, పూడిక తొలగింపు ఎప్పట్లోగా పూర్తిచేస్తారని ప్రత్తిపాటి ప్రశ్నించగా, నెలలోపు పూర్తిచేస్తామని అధికారులు, కాంట్రాక్టర్ సమాధానమిచ్చారు. నెలతర్వాత మరలా పనులు పరిశీలిస్తానని, రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే, సరిగా చేయని పనుల్ని మరలా కాంట్రాక్టర్‌తో చేయిస్తానని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, జవ్వాజి మధన్ మోహన్, కుర్రా రత్తయ్య, వెంకట రత్తయ్య, రాఘవయ్య, మద్దూరి వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి, పోపూరి రామారావు, కందిమళ్ళ రఘురామారావు, సుబ్బారావు, తోకల రాజేష్, పోతురాజు, కల్లూరి శ్రీనివాసరావు, డి.ఈ శ్రీనివాసరావు అధికారులు తదితరులున్నారు.

## మొక్కజొన్న రైతులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్:**

నరసరావుపేట మండలం దొండపాడు గ్రామంలో అకాల వర్షంతో పొలం కల్లాల్లో తడిసిన మొక్కజొన్నలు తడిసిన మొక్క జొన్నను పంటను అధికారులతో కలిసి పరిశీలించిన నరసరావు పేట శాసనసభ్యులు డా.చదల వాడ అర విందబాబు పంట చేతి కొచ్చే సమ యంలో అకాల వర్షంతో రైతు నష్టపోవటం బాధా కర మని కూటమి ప్రభు త్వం రైతు ప్రభుత్వం రైతు లకు అండగా



ఉంటాం గిట్టుబాటు ధర ఉన్నప్పటికీ అకాల వర్షం రైతులకు తీరని నష్టం చేసింది సీఎం దృష్టికి కూడా తీసువెళ్లి అధికారులతో చర్చించి మార్క్ ఫెడ్ ద్వారా తడిసిన మొక్క జొన్నను కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటామని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే డా.అరవింద బాబు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల ఆరోగ్య కేంద్రంలో సౌకర్యాల కల్పన కు కృషి

**- కస్టమ్స్, సెంట్రల్ ట్యాక్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి**

**గుంటూరు,రూరల్ మేజర్ న్యూస్:**



కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం ఆసుపత్రి అభివృద్ధికి సెంట్రల్ జిఎస్టి శాఖ అండగా నిలుస్తుందని కస్టమ్స్, సెంట్రల్ ట్యాక్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం మధ్యాహ్నం కలెక్టరేట్ ఎదురుగా గల సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ (సి.జి.హెచ్.ఎస్) ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య సంరక్షణ కు సి.జి.హెచ్.ఎస్ ఆసుపత్రి అందిస్తున్న సేవలు అభినందనీయమని కమిషనర్ తెలిపారు. ఇక్కడి డాక్టర్లు, సిబ్బంది రోగులపట్ల చూపిస్తున్న శ్రద్ధ, ఆదరణ, మర్యాద మరువలేనిదన్నారు. ఈ ఆరోగ్య కేంద్రంలో సౌకర్యాల కల్పనకు తమ శాఖ సహకారమందిస్తుందన్నారు. విశ్రాంత ఉద్యోగుల ప్రయోజనాలకు స్వచ్ఛభారత్ కింద సాయం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో పేషంట్లు కూర్చునేందుకు పద్దెనిమిది కుర్చీలను సిజిహెచ్ఎస్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ టి.సీహెచ్.కోటేశ్వరరావు కు కమిషనర్ అందచేసారు. ప్రధాన వైద్యులు టి.సిహెచ్. కోటేశ్వరరావు మాట్లాడుతూ.. సేవా కార్యక్రమాల నిర్వహణ ను కమిషనర్ నరసింహారెడ్డి సామాజిక బాధ్యత గా స్వీకరించడం ప్రశంసనీయమన్నారు. సిజిహెచ్ఎస్ అభివృద్ధికి చేయూత, తోడ్పాటు అందిస్తున్నందుకు కమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆసుపత్రిలోని విభాగాలను కమిషనర్ పరిశీలించి, ఉద్యోగులకు, పెన్షనర్ల కు వైద్యం అందుతున్న తీరును తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అపరిష్కృతంగా వున్న కొన్ని సమస్యలను రోగులు కమిషనర్ దృష్టికి తీసుకువెళ్ళారు. వీటి పరిష్కారానికి తమ శాఖ కృషి చేస్తుందని కమిషనర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జీఎస్టీ అడిషనల్ కమిషనర్ బి.లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ కమిషనర్లు బి.రవికుమార్, ఎం.నాగరాజు సూపరింటెండెంట్లు చిదెళ్ళ ఈశ్వరరావు, గాదె శ్రీనివాసరెడ్డి, పూర్ణ సాయి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన ధరలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజానీకం

**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

పేద ప్రజలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అదనపు భారం వేయడం తగదంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని , గ్యాస్ రేట్ 50 రూపాయలు పెంచటం అన్యాయం అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక వైపున నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి సామాన్య ప్రజలు ఇబ్బందులుకు గురవుతుంటే దానికి అదనంగా గ్యాస్ రేట్లు పెంచడం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి



పెట్రోలు ,గ్యాస్, డీజిల్ ధరలు పెంచి వినియోగదారుల నడ్డి విరుస్తున్నారని, పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

పెరిగిన నిత్య వసర ధరలపై రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, దీనికి తోడు విద్యుత్ చార్జీల పేరుతో ప్రజలపై అదనపు భారం వేస్తుందని తక్షణమే పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను నిత్యవసరం వస్తువుల ధరలను తగ్గించాలని. ప్రభుత్వాన్ని పదేపదే కోరుకుంటున్నాను.

# అభివృద్ధి పనులను పరిశీలించిన పల్నాడు కలెక్టర్

సత్తెనపల్లి మేజర్ న్యూస్ :

సత్తెనపల్లి, ముప్పాళ్ళ మండలాల్లో పలు అభివృద్ధి పనులను పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పరిశీలించారు. మండలంలోని నందిగం గ్రామములో ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పశువులా నీటి తొట్టి నిర్మాణం పనులను పరిశీలించి,అక్కడ వున్న గ్రామ పెద్దలతో ఈ గ్రామములో ఎన్ని పశువులు వున్నవి,అని వివరాలు అడిగి తెలుసుకున్నారు .రాబోయే రోజుల్లో పశువులకు త్రాగునిటికి ఇబ్బంది లేకుండా తొట్లు ఉపయెగపడు తుందన్నారు. మండలంలో మెత్తం 9 గ్రామాలలో 9 తొట్లు నిర్మాణం జరుతుందని వాటిని రెండు రోజులలో పూర్తి చేస్తామన్నారు .అలానే ముప్పాలా మండలంలో మాదల గ్రామములో జరుగుతున్న పంటకాలువలో పూడికతీత పనులను పరిశీలిం చడం జరిగింది.అక్కడ వున్న పని సౌకర్యాలను గురించి అడగడం జరిగింది. పని ప్రదేశంలో వున్న మంచనీరు,అలానే ప్రథమశికిత్స పెట్టే మరియు,నీడకి సంబంధించి పట్టను ప్రెసిలించారు. సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ ప్రోగ్రాము లో



డ్వామా పిడి సిద్ద లింగమూర్తి గారు, ఏపీడి పీ.వి. నారాయణ, ఈవోపీఆర్డి పంచాయతీ సెక్రటరీ మండల పార్టీ నాయకులు, అమరేశ్వరావు గ్రామ కూటమి నాయకులు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ బాటలో ప్రతి ఒక్క రైతు నడవాలి



**నరసరావుపేట మేజర్ న్యూస్:**

ఎ వి ర్ పంక్షన్ హాల్ప్రజా ప్రతినిధులు అధికారులు అందరు ప్రకృతి వ్యవసాయం పై ఆసక్తి.డి పి యం కె. అమలకుమారి పల్నాడు జిల్లా.ప్రకృతి వ్యవసాయ విభాగం ఈరోజు పల్నాడు జిల్లా లో పెదకూరపాడు నియోజకవర్గం అమరావతి లో నియోజకవర్గం పరిధిలో ని అన్నీ విభగాలకు చెందిన అధికారుల పనితీరును గౌరవ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ కుమార్ క్షుణంగా పరిశీలించడం జరిగినది.ఈ కార్యక్రమంలో భాగంగా. గౌరవ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ మురళి. అలాగే పల్నాడు జిల్లాలోని అధిరత మహా రాజులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అన్ని డిపార్ట్మెంట్ ల పనితీరును క్షుణ్ణంగా రివ్యూ చేయడం జరిగినది అలాగే.. కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులు అందరూ ప్రకృతి వ్యవసాయ బాటలో ప్రతి ఒక్క రైతు నడవాలని తెలియజేయడం జరిగినది. అలాగే 30 రకాల విత్తనాలు రైతులు తమ పొలములో చల్లుకోవడం వల్ల.. భూమిలోకి కర్బన్ శాతం పెరుగుతుందని తెలియజేయడం జరిగినది. రైతులకు ప్రజా ప్రతినిధులు అందరు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగినది.

## ఘనంగాశంకరంబాడి సుందరాచార్యుల వర్ధంతి వేడుకలు




నూజెండ్ల మేజర్ న్యూస్:- మండలంలోని పెద్దవరం గ్రామ పాఠశాలలో మంగళవారం ఉదయం ప్రార్థనా సమయంలో స్వాతంత్ర్య ఉద్యమానికి బీజాలు వేసి, వందేమాతర గేయంతో భరత జాతిని మేల్కొలిపిన కవి 'బంకించంద్ర చటర్జీ' మరియు మన రాష్ట్ర గేయం 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ మా కన్న తల్లికి మంగళారతులు' గీత రచయిత 'శంకరంబాడి సుందరాచార్యుల' వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. పాఠశాల హెచ్ఎం ఘంటా నాగేశ్వరరావు వారి జీవిత విశేషాలను తెలియజేస్తూ శంకరంబాడి సుందరాచారి గొప్ప కవి అని ఆయనకు తేటగీతి చందస్సు రచనలు ఇష్టం అన్నారు. మా తెలుగు తల్లికి మల్లెపూదండ గేయం కూడా తేటగీతి లో రాయబడిన నాలుగు పద్యాల కలయిక అని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దానిని రాష్ట్ర గీతంగా గుర్తించి గౌరవించింది అని తెలియజేశారు. ఈ సందర్భంగా రోజూ ప్రార్థనలో పాడే జాతీయ గీతం మరియు ప్రతిజ్ఞ 'భారతదేశం నా మాతృభూమి' రచయితలను కూడా విద్యార్థులకు గుర్తు చేశారు.

# సూర్య కథనానికి స్పందన




నేటి దినపత్రిక సూర్య మంగళవారం 8 ఏప్రిల్ 2025
ప్రమాదభరితంగా విద్యుత్ తీగలు.. పట్టించుకోని అధికారులు

తెనాలి, మేజర్ న్యూస్

ప్రమాదభరితంగా విద్యుత్ తీగలు శీర్షికతో నేటి దినపత్రిక సూర్యలో మంగళవారం ప్రచురించిన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. మంగళవారం ఉదయం విద్యుత్ తీగలను సరిచేశారు. సకాలంలో అధికారులు స్పందించి తీగలను సరిచేయడంతో ఆ ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులు స్పందిస్తూ గత కొద్ది రోజుల క్రితం వీచిన బలమైన గాలికి విద్యుత్ తీగలు జారాయని తెలిపారు. సమస్యను తమదృష్టికి తీసుకువచ్చిన సూర్య పత్రికకు విద్యుత్ ఏఈ వెంకటసుధీర్ కృతజ్ఞతలు తెలిపారు.



## వడ్డెర సత్తెన్న సేవా సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పల్లపు లక్ష్మయ్య

సత్తెనపల్లి, మేజర్ న్యూస్ : సత్తన్న సేవా సంక్షేమ సంఘం పట్టణ నూతన అధ్యక్షులుగా పల్లపు లక్ష్మయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గనికి చెందిన ఉపాధ్యక్షులు ఒంటి పులి అంకంరావు మరొక ఉపాధ్యక్షులు గుంజి దానయ్య, సెక్రటరీ మల్లెల పాపారావు, జాయింట్ సెక్రెటరీ పల్లపు పేరయ్య, ట్రెజరీ మక్కల రాజు, మెంబర్స్ ఒంటి పులి అంకమ్మరావు, గుంజి ప్రసాద్, మాజీ జడ్పిటిసి సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్షులు బత్తుల వెంకటస్వామి ఉన్నారు. ఒంటి పులి నాగేశ్వరరావు గారు తదితరులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.

# రెడ్డిగూడెంలో మద్యం షాపుల తనిఖీ



సత్తెనపల్లి మేజర్ న్యూస్: రాజుపాలెం మండలం రెడ్డిగూడెం, చౌట పాపాయపాలెం గ్రామాలలో ఉన్న మద్యం షాపులలో సత్తెనపల్లి ఎక్సైజ్ సి.ఐ పి.విజయ్ కుమార్, ఎస్సై కె.నాగ లక్ష్మీ, ఎక్సైజ్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో షాపు సేల్స్ మెన్ కు పలు సూచనలు చేయడమైనది. ఎంఆర్పి ధరకే మద్యం అమ్మాలని, ఎకౌంటు రిజిస్టర్స్ అప్డేట్ చేయాలని, ఎమ్మార్పీ ధరల పట్టికను ప్రదర్శించాలని ఆదేశించారు.

# వేతనాలు ఇవ్వడంలో వివక్షత

**నరసరావుపేట మేజర్ న్యూస్**



మున్సిపల్ కార్మికులకు వేతనాలు ఇవ్వడంలో వివక్షత చూపుతున్న మున్సి పల్ కమిషనర్ మరియు అధికారుల వైఖరికి నిరసనగా మున్సిపల్ కార్మికుల బిక్షాటన కార్యక్రమం ఈరోజు రైల్వే స్టేషన్ రోడ్డు మోర్ సెంటర్ బ్యాంకు స్ట్రీట్ ప్రాంతాల్లో చేయడం జరిగింది

## మానవత్వం చాటుకున్న మానవ సేవా సమితి

**వినుకొండ మేజర్ న్యూస్**

వినుకొండ పట్టణంలో ఈరోజు మానవ సేవా సమితి వారి ఆధ్వర్యంలో నాగమల్లేశ్వరి అనే మహిళకి 10000 ఆర్థిక సహాయాన్ని అందించాలని జరిగింది.ఈ కార్యక్రమం మానవ సేవ సమితి అధ్యక్షులు పీవీ సురేష్ బాబు ప్రధాన కార్యదర్శి చామర్తి భవాని శంకర్ మానవ సేవ సమితి సభ్యులు టంగుటూరి లక్ష్మీ నారాయణ వైశాలి సుబ్రహ్మణ్యం బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు పివి సురేష్ బాబు సిహెచ్ భవాని శంకర్ మాట్లాడుతూ సమాజ హిత ప్రజాహిత కార్యక్రమాలు చేయటంలో మానవ సేవ సమితి ముందుంటుందని అందులో భాగంగానే ఈ ఆర్థిక సాయం కార్యక్రమాన్ని చేయడం జరిగింది. అదేవిధంగా రాబోవు వర్షాకాలంలో వినుకొండ పట్టణంలో చెట్లు నాటే కార్యక్రమం విస్తృతం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.



# పెండింగ్ జీతాలకై పారిశుధ్య కార్మికుల నిరసన

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

రాజధాని అమరావతి గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పారిశుధ్య కార్మికులు నిరసన చేపట్టారు. మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెనుమాక, ఉండవల్లి, ఉండవల్లి సెంటర్ లో చేపట్టిన నిరసన కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)జిల్లా అధ్యక్షులు ఆర్ వేణు, సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం రవి లు హాజరై కార్మికులకు తమ మద్దతు తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ...రాజధాని పారిశుధ్య కార్మికుల ఆందోళనకు గుంటూరు జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సంఘీభావం తెలుపుతుందన్నారు.మూడో నెల జరుగుతున్నా రాజధాని అమరావతి గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించకుండా సి ఆర్ డి ఏ అధికారులు, ఏజెన్సీ నిర్లక్ష్యం వహించటం ఒకరిపై ఒకరు వంకలు చెబుతూ జీతాలు సకాలంలో చెల్లించకుండా కాలయాపన చేస్తుండటం, కార్మికుల కుటుంబాలను పస్తులతో ఉంచడం దుర్మార్గమన్నారు.తక్షణం పెండింగ్ ఉన్న రాజధాని అమరావతి పారిశుధ్య కార్మికుల జీతాలను చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు పోరాడి ఆప్కాస్ సాధించుకొని, పని భద్రత ఉంటుందనుకుంటున్న సమయంలో మున్సిపల్ కార్మికులను ఆప్కాస్ నుండి తొలగించి ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, దీనితో మున్సిపల్



కార్మికులు ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రైవేట్ ఏజెన్సీల వల్ల జీతం సక్రమంగా రాకపోగా వేధింపులు, ఇబ్బందుల ను కార్మికుల ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.ఆప్కాసు నుండి తొలగిస్తే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు కోరారువేసవి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా మున్సిపల్ కార్మికులకు తెల్ల టోపీలు, కాటన్ టవల్స్ ,మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో గురవయ్య, రాయప్ప, సుందర్ రావు , సుబ్బమ్మ, మేరీ , కోటేశ్వరమ్మ, చిన్న, బాబురావు, పౌలు, స్వరూప, సువార్త, దావీదు, రాఘవేంద్ర, కృష్ణ, మరియమ్మ, స్వర్ణకుమారి, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏంజెల్ ఫ్రైడ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్ట్ అండ్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్

# ఓబులాపురం రమాదేవి



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : వినియోగదారుల హక్కుల పరిరక్షణా సంస్థ ఏంజెల్ ఫ్రైడ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ కార్యవర్గ సమావేశం. సోమవారం నరసరావుపేట పట్టణంలో ఎల్ బి కూరగాయల మార్కెట్ వద్ద గల పిల్లి నాగన్న సత్రం ఫంక్షన్ హాల్ నందు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పిల్లి యజ్ఞ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగాను, పలు జిల్లాల పరిధిలో నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా వినియోగదారుల హక్కుల పరిరక్షణా సంస్థ ఏంజెల్ ఫ్రైడ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్, ఆర్గనైజేషన్, పల్నాడు జిల్లా మహిళా ప్రెసిడెంట్ గా ఓబులాపురం రమాదేవి ఎన్నికయ్యారు.ఆర్గనైజేషన్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ పిల్లి యజ్ఞ నారాయణ చేతుల మీదుగా ఓబులాపురం రమాదేవి అపాయింట్మెంట్ లెటర్ అండ్ ఐడి కార్డు అందుకున్నట్లు మంగళవారం మంగళవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ పల్నాడు జిల్లా వ్యాప్తంగా వినియోగదారుల సమస్యలను పరిష్కారానికి ప్రతి నియోజకవర్గంలో తన వంతుగా కృషి చేస్తానని అలాగే పల్నాడు జిల్లా వ్యాప్తంగా వినియోగదారులు సమస్యలు ఏదైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు..

# పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి



**పెదకాకాని మేజర్ న్యూస్ :-**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం గ్యాస్ పై పెంచిన రూ. 50లను వెంటనే తగ్గించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ బుజ్జి మాట్లాడుతూ కేంద్రంలో మూడవ దప అధికారం చేపట్టిన కేంద్ర ప్రభుత్వం గత 11 సంవత్సరాలలో అనేకసార్లు గ్యాస్,పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం జరిగిందన్నారు అలాగే క్రూడ్ఆయిల్ ధరలు ప్రపంచ వ్యాప్తంగా తగ్గుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం ధరలు తగ్గించకుండ అదే రేట్లు కొనసాగించటం వలన నిత్యవసర సరుకుల ధరలతో పాటు అన్ని వస్తువులు ధరలు పెరిగి ఆకాశాన్ని అంటుతున్నాయిన్నారు సామాన్యుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందన్నారు నిన్న కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువుల శాఖ మంత్రి అర్జిత్ సింగ్ పూరి గ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు పెంపును వెల్లడించారని గృహ ఉపయోగాలకు వాడుకుంటున్న 14.2 కేజీ ల గ్యాస్ సిలిండర్ పై రూ. 50లు పెంచడం వలన రూ.853 పెరిగిందని,ఉజ్వల పథకం ద్వారా వస్తున్న సిలిండర్నురూ. 500 నుండి రూ.550 కీ పెంచడం దుర్మార్గమన్నారు. అలాగే పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో పోరాటం ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి,అగ్రిగోల్డ్ బాధితుల సంఘం జిల్లా కార్యదర్శి కేతినేని అగస్టీన్,దర్శి లింగారావు,ఆర్.మోజేష్, బాబు,హుస్సేన్,సిహెచ్. విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పు వెంకటేశ్వర్లు పార్థవ దేహానికి నివాళులర్పించిన...

డా.చింతలపూడి అశోక్ కుమార్



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :**

పట్టణంలోని మారుతి నగర్ చెందిన 33వ వార్డు కౌన్సిలర్ ఉప్పు వెంకటేశ్వర్లు ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతూ మంగళ వారంమరణించారు. ఈ సందర్భంగా వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి వైఎస్ఆర్పిపి పార్టీ తరఫున తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వైయస్ఆర్ సీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతల పూడి అశోక్ కుమార్ సంతాపం తెలియజేశారు.

**పనులు రాయితీపై ఐదు శాతం ఇవ్వచ్చని ప్రకటించిన మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్**

**వినుకొండ మేజర్ న్యూస్**

వినుకొండ నియోజకవర్గంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు, ఈ నెల 30/4/25 వరకు ఒకేసారి బిల్లులు చెల్లించిన వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 5% ఐదు శాతం రాయితీ ఇవ్వడం జరిగింది. సెలవు దినములలో కూడా ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగింది. పన్నులు కట్టే వారు కట్టుకోవాల్సిందిగా కోరడమైనది..

## 20 వ రోజుకు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల నిరసన...

**నరసరావుపేట మేజర్ న్యూస్:**



తమ సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం చేస్తామని హెచ్చరిక.సమాజంలో అన్ని రకాల దోపిడీ, అణిచివేత, వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి వీటి నుండి శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి, పెట్టుబడిదారీ సమాజానికి ప్రత్యామ్నాయంగా కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపించాలనే లక్ష్యంతో పనిచేస్తున్న సిఐటియు ఎన్నో పోరాటాలు చేసి విజయం సాధించిందని అదే మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుందని సిఐటియు మండల నాయకులు షేక్. సిలార్ మసూద్ అన్నారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఏపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పల్నాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 20 వ రోజుకు చేరుకుంది. మున్సిపల్ కార్మికులు భిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిలార్ మసూద్ మాట్లాడుతూ భానుడు నిప్పులు కక్కుతూ రోడ్డు వెంట సెగలు వస్తున్నప్పటికీ కార్మికులు ప్రదర్శిస్తున్న పోరాట పటిమను అభినందించారు. నెల మొత్తం పని చేసినా 10 నుండి 15 రోజులకు మాత్రమే వేతనాలు చెల్లిస్తున్నారని తాము ఆప్కాస్ లో ఉన్నప్పటికీ సమాన పనికి సమాన వేతనం రూ 21 వేలు ఎందుకివ్వరని ప్రశ్నించారు. పరిసరాల శుభ్రతకు పాటు పడుతున్న తమ పట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరి అవలంభించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. శ్రమదోపిడికి గురవుతున్న కార్మికులు కనీస వేతనాలు చెల్లించాలని అడగడం వారి ప్రాథమిక హక్కన్నారు. ప్రతిపక్ష నాయకునిగా ఉన్న సమయంలో తమ పోరాటాలకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు నేడు ఆ వైపు వెళుతూ మొహం చాటేస్తున్నారని సమస్య పరిష్కరించాలని విన్నవించినా పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ, మున్సిపల్ అధికారులు జోక్యం చేసుకుని న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో కార్మికులు జీవరత్నం, వీరకుమార్, నరసింహారావు, నవీన్, కృపారావు, సమాధానం, ఇంద్రయ్య, జె.శ్రీను, దేవదానం, వీరయ్య, రాజు, ఖాదర్బాషా, సాంబయ్య, జగన్నాథం, సాల్మన్, నాగరాణి, మల్లేశ్వరి, వీరమ్మ, లత, నాగమణి, సెల్మి పాల్గొన్నారు.

## నగరంలో రోడ్లు డ్రైన్ల నిర్మాణాలు వెంటనే చేపట్టాలి

### - నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరంలో నూతన రోడ్లు డ్రైన్ల నిర్మాణం అనంతరం డ్రైన్ టు డ్రైన్ నిర్మాణం చేపట్టాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. మంగళవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో థర్డ్ పార్టీ క్వాలిటి కంట్రోల్ విఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీ బృందం నగరంలో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడంలో తీసుకోవాల్సిన అంశాలపై ఇంజినీరింగ్ అధికారులకు అవగాహన కల్గించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో జరిగే అభివృద్ధి పనుల్లో తప్పనిసరిగా నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిందేనని, లోపాలను ఎప్పటికప్పుడు విఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజి థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది గుర్తించి నిర్మొహమాటంగా నివేదిక ఇవ్వాలన్నారు. బిల్లుల చెల్లింపుకు ముందే ప్రతి పనిని నేరుగా పరిశీలిస్తామని తెలిపారు. టెండర్ పొందిన పనులు నిర్దేశిత అంచనాల మేరకు క్షేత్ర స్థాయిలో జరగాలని, క్వాలిటీ కంట్రోల్ ఏజన్సీ ఆ దిశగా కూడా పరిశీలించాలన్నారు. అలాగే నగరంలో అనేక ప్రాంతాల్లో మెయిన్ లైన్లపై ఇంటికి ట్యాప్ కనెక్షన్లు ఉన్నాయని తమ దృష్టికి వచ్చాయన్నారు.

## టీడీపీ సభ్యత్వం కార్డులు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పిడుగురాళ్ల పట్టణం 13వ వార్డు పిడబ్ల్యుడి కాలనీ వాటర్ ట్యాంక్ బజార్ నందు తెలుగుదేశం పార్టీ తరుపున పార్టీ సభ్యత్వం నమోదు చేసుకున్న వారికీ సభ్యత్వం కార్డ్స్,ట్యాగ్ లు కార్డ్ దారులకు ఇంటింటికి వెళ్లి అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 13,14వ వార్డు ఇంచార్జి సుతారు మల్లేశ్వరావు,279 బూత్ ఇంచార్జి నడికుడి వెంకటేశ్వరావు,వట్టికొండ వీర రాఘవులు,నడికుడి ముక్కటేశ్వరావు,నడికుడి శ్రీనివాసరావు, నిడుమ్రోలు కోటేశ్వరావు, దూదేకుల సలీం తదితరులు పాల్గొన్నారు.

## తోపుదుర్తి డైరక్షన్... జగన్ యాక్షన్

### మండిపడ్డ ఏపీ టెక్నాలజీ సర్వేసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



రాయలసీమలో మరోసారి ఫ్యాక్షన్ రాజకీయాలకు వైసీపీ నాయకులు తెర తీస్తున్నారని, అంతరించిపోతున్న ఫ్యాక్షన్ భూతాన్ని మరోసారి తట్టిలేపే ప్రయత్నం చేస్తున్నారని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకుడు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి డైరక్షన్ లో... జగన్ యాక్టింగ్ చేశాడని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి ఉమ్మడి అనంతపురం జిల్లా, రామగిరి మండలం, పాపిరెడ్డి పల్లి పర్యటనపై మంగళవారం మన్నవ మోహనకృష్ణ స్పందించారు. పరామర్శ పేరుతో బలప్రదర్శన చేపట్టిన జగన్... ఒక చావుని రాజకీయం చేసేందుకే మాత్రమే వచ్చారని అన్నారు. లింగమయ్య కుటుంబానికి ఏం న్యాయం చేశారో చెప్పాలని, అసలు పాపిరెడ్డిపల్లికి ఒక బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చారా... లేక మీ కార్యకర్తల చేత జైజైలు కొట్టించుకునేందుకు వచ్చారా జగన్... అంటూ మన్నవ నిలదీశారు. మొత్తం జిల్లాలో ఉన్న మాజీ ఎమ్మెల్యేలందర్నీ పిలిపించి.. సెల్ఫీలు, షోలు చేసుకున్నారని దుయ్యబట్టారు. చావు ఇంటికి వెళ్లి దుఃఖంలో ఉన్న ఆ కుటుంబాన్ని ఎలా పరామర్శించాలో కూడా జగన్ రెడ్డికి తెలియడం లేదన్నారు. ఆయన చుట్టూ ఉన్న మాజీ ఎమ్మెల్యేలు ఆ కుటుంబాన్ని చూసి నవ్వుతూ మాట్లాడుకోవడం దారుణమన్నారు. పరామర్శకు వచ్చిన జగన్... నవ్వుతున్నాడో... ఏడుస్తున్నాడో కూడా తెలియని పరిస్థితి అక్కడ కనిపించిందన్నారు. రాయలసీమ పల్లెల్లోకి వచ్చి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమన్నారు. గ్రామంలో అసలు ఏం జరిగింది? సంఘటన ఎలా జరిగింది? అనే విషయాలు తెలుసుకోకుండా.. కేవలం వైసీపీ నాయకుడు ప్రకాష్ రెడ్డి రాసిచ్చిన స్క్రిప్ట్ చదివేందుకు బెంగళూరు నుంచి జగన్ వచ్చాడని ధ్వజమెత్తారు. కొడవళ్లు, రాళ్లు, రాడ్లు అంటూ జగన్ పచ్చి అబద్ధాలు చెబుతున్నారని, ఏపీలో జగన్ ను మించిన ఫ్యాక్షనిస్టు మరోకరు లేరని, సొంత బాబాయ్‌ని చంపేసిన జగన్... ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారని అన్నారు. చంద్రబాబునాయుడు గురించి మాట్లాడే స్థాయి జగన్ కు లేదన్నారు. మీ సొంత చిన్నాన్నను చంపితే... న్యాయం చేయాలని మీ చెల్లెలు వేడుకున్నా.. జగన్ పట్టించుకోలేదన్నారు. ఇంట్లో తల్లికి చెల్లెళ్లకు న్యాయం చేయలని వ్యక్తి లింగమయ్య కుటుంబానికి ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. లింగయ్య మృతికి కారణమైన విషయాలు త్వరలోనే వెలుగులోకి వస్తాయని, జగన్ ఎన్ని డ్రామాలు ఆడినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.

## ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి



- ఏయూకి పూర్వవైభవం తీసుకురావాలి
- ప్రపంచంలోనే టాప్-100లో ఏయూ నిలిచేలా లక్ష్యంగా పెట్టుకోవాలి
- ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల నిర్వహణపై మంత్రి నారా లోకేష్ సమీక్ష

**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** ఎంతో ఘన చరిత్ర కలిగిన విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన సహాయ, సహకారాలను అందిస్తామని చెప్పారు. ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల నిర్వహణ, యూనివర్సిటీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై వైస్ ఛాన్స్ లర్ జీపీ రాజశేఖర్ తో ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేష్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ ఏడాది ఏప్రిల్ 26వ తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల ప్రారంభ వేడుకను నిర్వహించనున్నట్లు వీసీ వివరించారు. 1926లో ఆంధ్ర యూనివర్సిటీని స్థాపించారు. 2026, ఏప్రిల్ 26వ తేదీ వరకు ఏడాదిపాటు ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ విజన్‌ను వీసీ జీపీ రాజశేఖర్ ఆవిష్కరించారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఎంతో చరిత్ర కలిగిన ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఘనంగా నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. విశ్వవిద్యాలయానికి పూర్వవైభవం తీసుకురావాలన్నారు. క్యూఎస్ ర్యాంకింగ్స్ లో ఆంధ్ర యూనివర్సిటీ టాప్-100లో స్థానం పొందడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్వరలోనే యూనివర్సిటీల్లో ఖాళీలను భర్తీచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్(ఏపీఎస్ సీహెచ్ఈ) ఛైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి, కాలేజియేట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నారాయణ భరత్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం-బనకచర్లతో చంద్రబాబు భగీరథ ప్రయత్నం : చీఫ్ విప్ జీవీ



వినుకొండ మేజర్ న్యూస్ : పోలవరం-బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టు రూపంలో ముఖ్యమంత్రి చంద్రబాబు భగీరథ ప్రయత్నానికి శ్రీకారం చుడుతున్నారని, కరవు రహిత ఆంధ్రప్రదేశ్ సాధనలో ఇది తొలి అడుగుగా పేర్కొన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఆ దిశగా రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన జలహారతి కార్పొరేషన్‌తో దశాబ్దాల దాహార్తిని తీర్చే ప్రగతి యజ్ఞానికి నాంది పలికారన్నారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు కోసం కంపెనీల చట్టం కింద వందశాతం ప్రత్యేక వాహక సంస్థగా జలహారతి కార్పొరేషన్‌పై ఏర్పాటుపై మంగళవారం ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో స్పందించారు చీఫ్ విప్ జీవీ ఆంజనేయ్యులు. పల్నాడు, ప్రకాశం, రాయలసీమ ప్రాంతాల్లో తరతరాలుగా పీడిస్తోన్న కరవును తీర్చే బృహత్తర ప్రాజెక్టుగా పోలవరం-బనకచర్ల అనుసంధానం రూపుదిద్దుకుంటోందన్నారు. అలాంటి గొప్ప లక్ష్యం సాధన కోసం జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు పల్నాడు ప్రజల తరపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నా అన్నారు. పోలవరం-బనకచర్ల లింక్‌లో భాగంగా బొల్లాపల్లి వద్ద బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణం చేపడతారని, దానిద్వారా తమ ప్రాంతంలో సాగునీరు, తాగునీరు సమస్యల నుంచి విముక్తి లభించడంతో పాటు భూగర్భజలాలు కూడా భారీగా పెరుగుతాయని హర్షం వ్యక్తం చేశారు. ఇవే అంశాల్లో అయిదేళ్ల వైకాపా పాలనలో పల్నాడు, వినుకొండ ప్రాంతాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పల్నాడు దాహార్తిని తీర్చే ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించిందని, రూ.80 వేల కోట్లకు పైగా వ్యయంతో చేపట్టబోయే పోలవరం- బనకచర్ల భారీ ప్రాజెక్టు పూర్తయితే, కరవు ప్రాంతాలైన పల్నాడు, ప్రకాశం, రాయలసీమలకు నీటి సమస్య శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ రూపంలనో రాష్ట్ర ప్రజల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చొరవకు పల్నాడు ప్రజలు ఎల్లవేళలా రుణపడి ఉంటారన్నారు చీఫ్‌విప్ జవీ ఆంజనేయులు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు ( చిన కొండయ్య )
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు ( చిన కొండయ్య ) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు – సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి సెల్ : 9030880455
జి.హిరన్మాయి( కన్నల్ ) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి – దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి రిపోర్టర్ సెల్ : 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959
వి.వెంకటరెడ్డి – బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737
అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987
పి.మణికంఠ – మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885
ఎస్.డి.మహబూబ్ – మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723
ఎస్.విజయభాస్కర్ – గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169
డి.మల్లికార్జునరావు – యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441
పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239
నాగరాజు – మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913
రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600
తేళ్ల రవీంద్రబాబు – గుంటూరు రిపోర్టర్ సెల్ : 7396234032

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.